31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 14 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

## సచ్చిదానంద సరస్వతి మహాస్వామి మరణం తీరని లోటు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 13 :** ధర్మపురి మఠాధీశులు సచ్చిదానంద సరస్వతి మహాస్వామి మరణం తీరని లోటని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సచ్చిదానంద సరస్వతి మహాస్వామి శుక్రవారం మృతి చెందగా ధర్మపురిలోని శ్రీలక్ష్మినర్సింహాస్వామి ఆలయం వద్ద సచ్చిదానంత సరస్వతి మహాస్వామికి ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు మంత్రితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి మృతి ధర్మపురి శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయానికి తీరని లోటన్నారు. ధర్మపురి క్షేత్రంలో చేసే ప్రతి కార్యక్రమంలో స్వామి ఆలోచనతో ముందుకు సాగామని మంత్రి అన్నారు. ధర్మపురి బ్రహ్మోత్సవాల నుంచి మొదలుకొని శివ కల్యాణం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఇలా ప్రతి కార్యక్రమానికి స్వామి సూచనల ప్రకారం ముందుకు సాగామని మంత్రి అడ్లూరి అన్నారు. మహాస్వామి ఆధ్వర్యంలో గతంలో స్వామి వారి కళ్యాణం చేశామని గుర్తు చేశారు. ధర్మపురి క్షేత్రంలో వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.

## విలక్షణ తీర్పు ఇచ్చిన
# జగిత్యాల ఓటర్లు



- అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్
- మ్యాజిక్ ఫిగర్ కు చేరువలో నిలిచిన కాంగ్రెస్...
- 23 స్థానాల్లో కాంగ్రెస్ జయకేతనం..
- 15 స్థానాల్లో సత్తా చాటిన స్వతంత్రులు..
- 6 స్థానాల్లో బిజెపి, 4 స్థానాల్లో బిఆర్ఎస్, 2 స్థానాల్లో ఎంఐఎం విజయం.
- చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కీలకంగా మారిన స్వతంత్రులు









**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నాటి నుండి రాష్ట్ర ప్రజల చూపు జగిత్యాల మున్సిపల్ పైనే ఉంది. జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గీయులు, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వర్గీయుల మద్యే మున్సిపల్ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగింది. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో పట్టణ ఓటర్లు విలక్షణ తీర్పునిచ్చారు. 23 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, 14 మంది ఎమ్మెల్యే డా.సంజయ్ వర్గీయులు కాగా, 9 మంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గీయులున్నారు. 15 స్థానాల్లో స్వతంత్రులు విజయం సాధించగా -2లో

## కాంగ్రెస్‌లో అవకాశవాదులకు తావు ఇవ్వద్దు

- ఎమ్మెల్యే నుంచి జగిత్యాల కాంగ్రెస్‌కు స్వేచ్ఛ కల్పించండి
- దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన వారికే అవకాశం ఇవ్వాలి.
- కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు
- జగిత్యాల, రాయికల్ లో కాంగ్రెస్‌ను ఎమ్మెల్యే చిన్నాభిన్నం చేశారు.
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** కాంగ్రెస్ లో అవకాశవాదులకు తావు ఇవ్వద్దని, ఎమ్మెల్యే నుండి జగిత్యాల కాంగ్రెస్ కు స్వేచ్ఛ కల్పించాలని, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన వారికే అవకాశం ఇవ్వాలని, తాను కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని, జగిత్యాల, రాయికల్ లో కాంగ్రెస్ను ఎమ్మెల్యే డా.సంజయ్ చిన్నాభిన్నం చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 మినహా జగిత్యాల మున్సిపల్ ఎన్నికలు ఏకపక్షంగా కొనసాగాయని, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కేవలం జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీలో పూర్తి స్థాయిలో పోటీ చేశామన్నారు. ఎమ్మెల్యే నుండి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు స్వేచ్ఛను ప్రసాదించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. కురు సామ్రాజ్య పతనానికి శకుని పోషించిన పాత్ర మాదిరి జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పతనానికి ఎమ్మెల్యే సంజయ్ కారణమయ్యారని, -2లో

## శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆశీస్సులు..
# ధర్మపురి ప్రజల ఆశీర్వాదం..

- ధర్మపురిలో క్లీన్ స్వీప్ కావడంతో నాపై మరింత బాధ్యత పెరిగింది..
- సాగు, తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తా..
- కష్టాలు, కన్నీలు, అవమానాలను ఓర్పుతో భరించా..
- అధికారం ఉందని వీర్ర వీగడం లేదు..
- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 13:** ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆశీస్సులు, ధర్మపురి ప్రజల ఆశీర్వాదంతో మున్సిపాల్ ఎన్నికల్లో 15 స్థానాలకు గాను 15స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ అధికారం ఉందని వీర్ర వీగితే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న -2లో

# కాంగ్రెస్‌లో అవకాశవాదులకు తావు ఇవ్వద్దు

**మొదటి పేజీ తరువాయి...** ఎమ్మెల్యే సంజయ్ బలపరిచిన రాయికల్ మున్సిపల్ లో 8 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క స్థానంలో మాత్రమే విజయం సాధించారన్నారు. రాయికల్ మున్సిపల్ ను ఎమ్మెల్యే చిన్నాభిన్నం చేశారని, తాము మూడు స్థానాల్లో పోటీ చేస్తే రెండు స్థానాలను గెలుచుకున్నామని, ఎమ్మెల్యే సూచనలు, సలహాలతో బి ఫామ్ పంపిణీతో నేడు స్వతంత్రులపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి, కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు ప్రచారం చేయాల్సి వచ్చిందన్నారు. తాము సూచించిన అభ్యర్థులకు కూడా ప్రచారం చేయలేకపోయానని, ఎమ్మెల్యే ఇకనైనా తమకు స్వేచ కల్పిస్తారా లేదా... నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న కార్యకర్తలను ఓడించడానికి ఎమ్మెల్యే ప్రచారం చేశారని, నేడు గెలిచిన అభ్యర్థులను లోబర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అయి ఉండి కూడా విప్ అనుగుణంగా ఓటు వేస్తామని చెబుతూ.. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. దశాబ్ద కాలం బిఆర్ఎస్ ను ఎదిరించి రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ప్రతిష్ఠను ఇనుమడింపజేశామన్నారు. జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని కోరారు. గెలిచిన అభ్యర్థులకు విప్ ధిక్కరించే ఆలోచన ఎవరికి లేదని, స్వతంత్రులకు తాను తోడుగా నిలుస్తానని, కాంగ్రెస్ పార్టీని వీడే ఆలోచన తనకు లేదన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా పట్టిన వారిని గుర్తించాలని అధిష్టానాన్ని కోరారు. జగిత్యాల మున్సిపాలిటీలో ఏనాడు ఏవిధమైన బేరసారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీ విధానానికి అనుగుణంగా జగిత్యాల మున్సిపాలిటీ పై జెండా ఎగురవేశామని, మున్సిపల్ ఛైర్పర్సన్ పదవికి ఎంపిక చేసే అభ్యర్థి కోసం జెండా మోసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలన్నారు. చెట్టు పచ్చగా ఉన్న దగ్గర వచ్చి వాలే అవకాశవాదులకు అవకాశం ఇవ్వొద్దని పార్టీ అధిష్టానాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

## శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆశీస్సులు..

## ధర్మపురి ప్రజల ఆశీర్వాదం..

**మొదటి పేజీ తరువాయి...**పెద్దలు కొందరు అధికారం ఉందని అహంకారంతో వ్యవరిస్తే ధర్మపురి ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ధర్మపురిలోనే అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తు ధర్మపురి అభివృద్ధికి కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. అధికారంలో లేని సమయంలో అనేక కష్టాలకు, కన్నీళ్లతో పాటుఅవమానాలకు గురి అయ్యానని, ఓపికతో పని చేస్తు ముందుకు సాగితే విజయం సాధ్యమైయిందని మంత్రి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని మంత్రి అన్నారు. అధికారం ఉందని వీర్ర వీగలేదని మంత్రి తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు ఏలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారో గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రె వంత్ రెడ్డి రాష్ట్రంలో తీసుకు వచ్చిన రెండేళ్ల ప్రజాపాలనను చూసి ఇచ్చిన తీర్పుగా అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి అన్నారు. రానున్న మూడేళ్లలో ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి కష్టాలతో పాటు సాగునీటి కష్టాలు తీర్చుతానని హామీ ఇచ్చారు. ధర్మపురిలో బస్సు డిపోతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు పాలిటెక్నిక్, రెవెన్యూ డివిజన్ కేంద్రం వంటి అనేక వసలు కల్పించడానికి కృషి చేస్తానన్నారు. ధర్మపురి విజయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రానున్న పుష్కరాలకు ధర్మపురికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. తనను కలిసేందుకు వచ్చే వారు ఎవ్వరు మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని నేరుగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు వచ్చి కలువవచ్చని ప్రజలను కోరారు.

## సజావుగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్...

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (, పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 13:
జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు కౌంటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల, రామగుండం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుం దని అన్నారు. ప్రతి డివిజన్ సంబంధించి ఒక టేబుల్ కేటాయించి కౌంటింగ్ సజావుగా జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నిబంధనలు ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# విలక్షణ తీర్పు ఇచ్చిన...




**మొదటి పేజీ తరువాయి..** అందు లో ఎమ్మెల్యే డా.సంజయ్ వర్గీయులు బిఫాం రాకపోవడంతో రెబల్ గా బరిలో నిలిచి నలుగురు విజయం సాధించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గానికి చెందిన 8 మంది కాంగ్రెస్ బిఫాం రాకపోవడంతో బరిలో నిలిచి విజయం సాధించారు. స్వతంత్రుల్లో ముగ్గురు బిజెపి పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థులు విజయం సాధించడం విశేషం. కాగా బిజెపి నుండి ఆరుగురు అభ్యర్థులు విజయం సాధించగా, బిఆర్ఎస్ నుండి నలుగురు, ఎంఐఎం నుండి ఇద్దరు సాధించారు. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా మ్యాజిక్ ఫిగర్ 20 కాగా అధికార కాంగ్రెస్ పార్టీ 23 స్థానాలు గెలిచి మ్యాజిక్ ఫిగర్కు చేరువ లో నిలిచింది. జగిత్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో స్వతంత్రు లు కీలకంగా మారనున్నారు.

**వార్డుల వారిగా గెలుపొందిన అభ్యర్థులు....**

1వ వార్డు కౌన్సిలర్ గా చెట్టి గంగాధర్ స్వతంత్ర, 2వ వార్డు కౌన్సిలర్ గా దయ్యాల చంద్రకళ శంకర్ స్వతంత్ర, 3వ వార్డు కౌన్సిలర్ గా రాగుల ప్రదీప్ కాంగ్రెస్, 4వ వార్డు కౌన్సిలర్ గా క్యాదాసు నవీన్ కాంగ్రెస్, 5వ వార్డు కౌన్సిలర్ గా వేముల శ్రీనివాస్ బిజెపి, 6వ వార్డు కౌన్సిలర్ గా చీటి లక్ష్మి నారాయణ స్వతంత్ర, 7వ వార్డు కౌన్సిలర్ గా కోరుకంటి రాము బిఆర్ఎస్, 8వ వార్డు కౌన్సిలర్ గా తోట హరీష్ బిఆర్ఎస్, 9వ వార్డు కౌన్సిలర్ గా వారణాసి మల్లవ్వ స్వతంత్ర, 10వ వార్డు కౌన్సిలర్ గా షేక్ చాంద్ పాష కాంగ్రెస్, 11వ వార్డు కౌన్సిలర్ గా దేవేందర్ నాయక్ బిఆర్ఎస్, 12వ వార్డు కౌన్సిలర్ గా ప్రశాంతారావు కాంగ్రెస్, 13వ వార్డు కౌన్సిలర్ గా సిరికొండ వరలక్ష్మి స్వతంత్ర, 14వ వార్డు కౌన్సిలర్ గా బొల్లారపు స్వప్న గిరిధర్ స్వంతంత్ర, 15వ వార్డు కౌన్సిలర్ గా అల్లాల సరిత రమేష్ రావు కాంగ్రెస్, 16వ వార్డు కౌన్సిలర్ గా దుమాల రాజ్ కుమార్ కాంగ్రెస్, 17వ వార్డు కౌన్సిలర్ గా ఖాజా కమాలోద్దీన్ కాంగ్రెస్, 18వ వార్డు కౌన్సిలర్ గా కూతురు శేఖర్ కాంగ్రెస్, 19వ వార్డు కౌన్సిలర్ గా ఏనుగుల లావణ్య స్వతంత్ర, 20వ వార్డు కౌన్సిలర్ గా కూతురు రాజేష్ కాంగ్రెస్, 21 వ వార్డు కౌన్సిలర్ గా సిరికొండ పద్మ కాంగ్రెస్, 22వ వార్డు కౌన్సిలర్ గా అరవ లక్ష్మి స్వతంత్ర, 23వ వార్డు కౌన్సిలర్ గా మమత రెడ్డి స్వతంత్ర, 24వ వార్డు కౌన్సిలర్ గా పవిత్ర స్వతంత్ర, 25వ వార్డు కౌన్సిలర్ గా సామల జమున స్వతంత్ర, 26వ వార్డు కౌన్సిలర్గా పులి రమ స్వతంత్ర, 27వ వార్డు కౌన్సిలర్ గా గంగలక్ష్మి కాంగ్రెస్, 28వ వార్డు కౌన్సిలర్ గా బైర్నేని భాగ్య స్వతంత్ర, 29వ వార్డు కౌన్సిలర్ తోపారపు లావణ్య రజినీకాంత్ స్వతంత్ర, 30వ వార్డు కౌన్సిలర్ గా షాహినా బేగం కాంగ్రెస్, 31వ వార్డు కౌన్సిలర్ రజీఉద్దీన్ ఎంఐఎం, 32వ వార్డు కౌన్సిలర్ గా బదుగు పద్మ రాజేందర్ కాంగ్రెస్, 33వ వార్డు కౌన్సిలర్ గా సుజాత కాంగ్రెస్, 34వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ అయ్యూబ్ ఖాన్ ఎంఐఎం, 35వ వార్డు కౌన్సిలర్ గా జీనత్ పర్వీన్ మున్నా స్వతంత్ర, 36వ వార్డు కౌన్సిలర్ గా కోరే జయ గంగమల్లు కాంగ్రెస్, 37వ వార్డు కౌన్సిలర్ గా కొక్కు అనిత గంగాధర్ బిజెపి, 38వ వార్డు కౌన్సిలర్ గా పిట్ట ధర్మరాజు కాంగ్రెస్, 39వ వార్డు కౌన్సిలర్ గా బోలుపాని శ్రీనివాస్ కాంగ్రెస్, 40వ వార్డు కౌన్సిలర్ గా ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్, 41వ వార్డు కౌన్సిలర్ గా గుండారపు సాయికిరణ్ కాంగ్రెస్, 42వ వార్డు కౌన్సిలర్ గా నాగరాజు బిజెపి, 43వ వార్డు కౌన్సిలర్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్ కాంగ్రెస్, 44వ వార్డు కౌన్సిలర్ గా ఆవారి పవిత్ర శివకేసరి బాబు బిఆర్ఎస్, 45వ వార్డు కౌన్సిలర్ గా గట్టపెల్లి మానస జ్ఞానేశ్వర్ బిజెపి, 46వ వార్డు కౌన్సిలర్ గా అనీస్ ఖుతేజా హసీబోద్దీన్ స్వతంత్ర, 47వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ వాసీక్ అన్సారీ కాంగ్రెస్, 48వ వార్డు కౌన్సిలర్ గా కొండ అరుణ లక్ష్మణ్ బిజెపి, 49వ వార్డు కౌన్సిలర్ గా సిరిపురం శ్రీలత శ్రీనివాస్, 50వ కౌన్సిలర్ గా ములస్తం లావణ్య మహేష్ లు విజయం సాధించారు.

# "మహా" జాతరకు సర్వం సన్నద్ధం






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 13 :** ప్రసిద్ధ దక్షిణ కాశీ క్షేత్రం వేములవాడలో ఈ నెల 14, 15,16 తేదీల్లో మహాశివరాత్రి జాతర వేడుకలు వైభవోపేతంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, జాతర నిర్వహణలో పాల్గొంటున్న సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.జాతర గ్రౌండ్ పరిసరాలు, శివార్చన స్టేజ్, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టాయిలెట్లు, చలువ పందిళ్లు, జల ప్రసాదం పంపిణీ కేంద్రాలు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయాలు, భీమేశ్వర దేవాలయం పరిసరాలు, భక్తులకు మార్గదర్శనం చేసే సూచిక బోర్డులు, షవర్స్, అదనంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. షిఫ్టుల వారీగా సిబ్బంది ఉండాలని అన్నారు. త్రాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు.పరిశీలనలో ఆర్డీఓ రాధాభాయి, ఈఓ రమాదేవి, డీఆర్డీఓ గీత, ఆర్ & బి ఈఈ నరసింహ చారి, పంచాయత్ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ కిషోర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఆలయ ఈఈ రాజేష్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, తహసీల్దార్ జయంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-జిల్లా విద్యాధికారి కే. రాము**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 13 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధి కారి కె రాము అన్నారు. శుక్రవారం ఆయన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి,కప్పారావుపేట పాఠశాలలను సెక్టోరల్ అధికారి (అకాడమిక్ మానిట రింగ్ అధికారి) చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. బోర్డుపై లెక్కలు చేయించడం, ఆంగ్ల పదాలు, వర్ణమాల రాయించడం వంటివి పరీక్షించారు. విద్యార్థుల సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న తొలిమెట్టు వంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిది ద్దుతున్న ఉపాధ్యాయులు గంగరాజం,రోజా,లను అభినందించి శాలువాలతో సత్కరించారు.విద్యార్థుల ప్రగతి కోసం ఉపాధ్యాయులు పోటి తత్వంతో పని చేయాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని సర్పంచ్ దోరిశెట్టి మల్లేశంను కోరారు.విద్యార్థుల అభ్యసన సామాగ్రి కోసం సర్పంచ్ రూ.2000 విరాళాన్ని ప్రకటించారు.అనంతరం జిల్లా విద్యాధికారిని సర్పంచ్ మల్లేశం శాలువాతో సత్కరించారు. కప్పారావుపేట పాఠశాల సందర్శించి వరుసగా గైర్హాజర్ అవుతున్న విద్యార్థుల పై దృష్టి సారించి రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహిం చాలని, దాతలను ప్రోత్సహించి విద్యార్థులకు అవసరమైన వనరులు సమకూర్చాలని సూచించారు.వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.కార్యక్రమాల్లో ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, కార్యదర్శి ప్రవంతి, అంగన్వాడి టీచర్ తిరుమల, సిఆర్‌పి వైద్య వెంకటేష్ పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**-అన్ని స్థానాలను కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ**
**-పని చేసిన మంత్రి అడ్లూరి అభివృద్ధి మంత్రం**
**-ప్రజాపాలనకు పట్టం కట్టారన్న మంత్రి అడ్లూరి**



**చురకలు ప్రతినిధి, ధర్మపురి, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. మున్సిపల్లోని 15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేసి క్లీన్ స్వీప్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓట్ల లెక్కింపు జరపగా 3 రౌండ్ల లెక్కింపులో ఐదేసి వార్డుల చొప్పున లెక్కించిన అధికారులు ఫలితాలను వెల్లడించారు. లెక్కింపు ప్రారంభం నుండి చివరి వరకూ పోటీ అనేది లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కాగా అయ్యోరి వేణుగోపాల్,సంగనబట్ల దినేష్, ఇందారపు రామయ్య,కొమురెల్లి పవన్ కుమార్,వేముల నాగలక్ష్మి, ముదుసుల ప్రశాంత్, వాంకుడొతు విజయ్ బాబు,జింజిరికాని సువర్ణ,వీరవేణి నాగ లక్ష్మి,సంగి ఆనంద్,జక్కు పద్మ,చుక్క సంధ్య, చీపిరిశెట్టి రాజేష్,వేముల రమా దేవి,వొజ్జల లక్ష్మణ్‌లు ఆయా వార్డుల నుండి విజయం సాధించారు. విజయం సాధించిన అభ్యర్థులు మంత్రి అడ్లూరి సూచనతో శిబిరానికి తరలివెళ్లారు.

# రాయికల్‌లో బిజెపికి ఆధిక్యం

**-ఏ పార్టీకి రాని మ్యాజిక్ ఫిగర్**
**-చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో సభ్యులే కీలకం**




**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ అత్యధికంగా 5 స్థానాలను కైవసం చేసుకుంది. రాయికల్ మున్సిపల్లో 12 వార్డులు ఉండగా పట్టణ ఓటర్లు ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వకపోవడంతో అత్యధికంగా 5 స్థానాలు గెలుచుకొని బిజెపి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై కన్నేసింది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో రాయికల్ మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యుల ఓటే కీలకంగా కానుంది. రాయికల్ మున్సిపల్లోని 12 వార్డులో 5 బిజెపి, కాంగ్రెస్ 3, బిఆర్ఎస్ 3, ఒక్కరు స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. 1వ వార్డు కౌన్సిలర్గా తూపారపు ప్రశాంతి బిజెపి, 2వ వార్డు కౌన్సిలర్గా కటకం రవి బిఆర్ఎస్, 3వ వార్డు కౌన్సిలర్గా రాకేష్ నాయక్ కాంగ్రెస్, 4వ వార్డు కౌన్సిలర్ తురగ సౌజన్య బిఆర్ఎస్, 5వ వార్డు కౌన్సిలర్గా కునారపు మానస బిజెపి, 6వ వార్డు కౌన్సిలర్గా వేముల మౌనిక బిజెపి, 7వ వార్డు కౌన్సిలర్గా ఏలిగేటి లతిక బిఆర్ఎస్, 8వ వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ కాంగ్రెస్, 9వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరీ స్వతంత్ర, 10వ వార్డు కౌన్సిలర్గా మచ్చ గంగాలక్ష్మి కాంగ్రెస్, 11వ వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ బిజెపి, 12వ వార్డు కౌన్సిలర్ గా కల్లెడ ధర్మపురి బిజెపి లు గెలుపొందారు.

## ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం

**-జిల్లా ఉద్యాన అధికారి : గడ్డం శ్యామ్ ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 13 :** కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు రైతు నేమిళ్ల ఆనందం గారి తోటలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని సూచించారు ఆయిల్ పామ్ పంట ద్వారా దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందవచ్చని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలను వినియోగించుకోవాలని తెలిపారు అలాగే ఆయిల్ పామ్ సాగులో పాటించాల్సిన మేలుకువలు నీటి యాజమాన్య విధానాలు సమతుల్య ఎరువుల వినియోగం పురుగుమందుల నియంత్రణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో లోహియా కంపెనీ ప్రతినిధి వనోజ్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్ తదితరులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనవిజయం సాధించిన ధర్మపురి కౌన్సిల్లర్లను సన్మానించిన పొనుగోటి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది కౌన్సిలర్లు అఖండ విజయం సాధించి క్లీన్ స్విప్ చేయడంతో వారిని రాష్ట్రసీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పై నమ్మకంతో ధర్మపురి పురపాలక సంఘ ఎన్నికల్లో క్లీన్‌స్విప్ ఘన విజయం అందించిన ప్రజలకు పిఎస్ఆర్‌తోపాటు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. భద్రత ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేసి, అనుమతి పొందిన సిబ్బంది మరియు ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించే విధంగా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించామన్నారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా ముగిసిందన్నారు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేశామన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్లో హంగ్

**-అత్యధికంగా 10 స్థానాలు కైవసం చేసుకున్న బిజెపి. బిఆర్ఎస్ 6, కాంగ్రెస్ 6, స్వతంత్రులకు 4 స్థానాలు.**
**-ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వని పట్టణ ఓటర్లు**



చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి,ఫిబ్రవరి 13 : మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారు. పట్టణ ప్రజలు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వకపోవడంతో మెట్ పల్లి మున్సిపల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా 1వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓంకార్ నవీన్, 2వ వార్డులో జక్కం లక్ష్మి బీఆర్ఎస్, 3వ బత్తుల నరేష్ కాంగ్రెస్, 4వ వార్డులో పందిరి రమేష్ స్వతంత్ర, 5వ వార్డులో పుదుకారం దివ్య రెడ్డి బీజేపీ, 6వ వార్డులో బంగారుకాళ్ల నీరజ బీఆర్ఎస్, 7వ ధర్మపురి స్వరూప బిజెపి,8వ వార్డు దీవకొండ మానస బీఆర్ఎస్, 9వ వార్డులో బొడ్ల వసుధ బీజేపీ,10వ వార్డులో మునుగొండ నరేష్ కాంగ్రెస్, 11వ వార్డులో రెబ్బాస్ మహేష్ స్వతంత్ర, 12వ వార్డులో సుమయ్య తబస్సుమ్ స్వతంత్ర, 13వ వార్డులో గుడికందుల అజయ్ కాంగ్రెస్, 14వ వార్డులో దొనికెల శిరీష బీజేపీ, 15వ వార్డులో అరిగేలా అనూష బీజేపీ, 16వ వార్డులో అరిసె వనజ బిజెపి, 17వ వార్డులో మైలారపు లింబాద్రి కాంగ్రెస్, 18వ వార్డులో చెట్పల్లి మీనా బీజేపీ, 19వ వార్డులో బొడ్ల ఆనంద్ బీజేపీ, 20వ వార్డులో మాసుల ప్రవీణ్ కాంగ్రెస్, 21వ వార్డులో ఖాజా అజిమోద్దీన్ స్వతంత్ర, 22వ వార్డులో అంగడి పురుషోత్తం బీఆర్ఎస్, 23వ వార్డులో కోయల్ కార్ స్రవంతి బీజేపీ, 24వ వార్డులో పూదరి జ్యోతి బీఆర్ఎస్, 25వ వార్డులో అస్రా ఫర్జీన బీఆర్ఎస్, 26వ వార్డులో బొడ్ల రమేష్ బీజేపీ తరుపున విజయం సాధించారు.

**16వ వార్డులో బిజెపి-కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు..**


**రెండు ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి అరిసె వనజ గెలుపు.**

మెట్ పల్లి పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్-బిజెపి అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు సాగింది. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి పార్టీ నుండి బరిలో నిలిచిన అరిసె వనజ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పెంట లక్ష్మిపై కేవలం రెండు ఓట్ల తేడాతో విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మి విజ్ఞప్తి మేరకు ఎన్నికల అధికారులు రీకౌంటింగ్ నిర్వహించగా, బిజెపి అభ్యర్థి అరిసె వనజకు రెండు ఓట్ల మెజార్టీ సాధించి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## ఇంతకీ "తాళం చెవి" ఎక్కడ?

**-ప్రహసనానికి కారణమైన తాళం చెవి ఘట్టం**
**-అధికారుల నిర్లక్ష్యంపై అభ్యర్థుల విసుర్లు**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**



కోట్లాది రూపాయలు మున్సిపల్ ప్రచారంలో అభ్యర్థులు నీళ్లలా ఖర్చు చేశారు. ఒకవైపు అభ్యర్థుల్లో గెలుస్తామా లేదా అనే నరాలు తెగే టెన్షన్. శుక్రవారం ఉదయమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ప్రారంభించాల్సి ఉంది. ఉదయాన్నే ఆరు గంటల నుండి అభ్యర్థులు కౌంటింగ్ సెంటర్ వద్దకు చేరుకోవడం ప్రారంభించారు. ఒకవైపు అభ్యర్థుల హడావిడి, మరోవైపు కౌంటింగ్ ప్రారంభించాలి. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏడు గంటలకు పోలీసు బందోబస్తు మధ్య ఉన్న స్ట్రాంగ్ రూమ్ తలుపులు తెరవాల్సి ఉంది. స్ట్రాంగ్ రూమ్ కు వేసిన తాళం చెవి కనిపించకుండా పోయింది. ఎవరి వద్ద ఉంది అని అధికారులు ఒకరినొకరు ప్రశ్నించుకోవడం కనిపించింది. దీంతో అధికారుల్లో, కౌంటింగ్ సిబ్బందిలో, అభ్యర్థుల్లో,కౌంటింగ్ ఏజెంట్లలో ఆందోళన,కొద్దిసేపు గందరగోళం నెలకొన్నాయి. చివరకు తాళాన్ని పగలగొట్టి బ్యాలెట్ బాక్స్ లను తీశారు. ఎంతో ముఖ్యమైన స్ట్రాంగ్ రూమ్ తాళం చెవిని ఎంతో ముఖ్యమైనదిగా భావించి భద్రపరచాల్సింది పోయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై విమర్శలు వినిపించాయి. దీనిపైఉన్నతాధికారులు ఎలాంటిచర్యలు తీసుకుంటారు అన్నదివేచి చూడాల్సిందే.

## అత్యధిక మెజారిటీలు ఇవే..

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మునిసిపల్ ఎన్నికల ఫలితాల్లో కొందరు అత్యధిక మెజారిటీ సాధించగా మరి కొందరు సాధారణ మెజారిటీ మరి కొందరు అతి తక్కువ మెజారిటీ సాధించారు. 24 వ వార్డు బోర్న పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి నాంపల్లి శ్రీనివాస్ 399 ఓట్ల మెజారిటీ, 9వ వార్డు ధమ్మక్కపేటలో కాంగ్రెస్ అభ్యర్థి ఇల్లందుల సమ్మయ్య 376 ఓట్ల మెజారిటీ, 13వ వార్డు ఇందిరా నగర్లో కాంగ్రెస్ అభ్యర్థి చందమల్ల పుణ్య - బాబు 327 ఓట్ల మెజారిటీ 31 వార్డు విద్యానగర్లో కాంగ్రెస్ అభ్యర్థి రొంటాల సుహాసిని 245 ఓట్ల మెజారిటీ సాధించారు ఇవి అత్యధికం. కాగా 18వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రతాప మంజుల కృష్ణ కేవలం ఒకే ఒక ఓటుతో గెలిచారు. ఏడవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బండ నరేష్ కేవలం ఆరు ఓట్ల మెజారిటీతో గెలిచారు. 23వ వార్డులో బిజెపి అభ్యర్థి తూర్పాటి లక్ష్మి దుర్గ కేవలం 8 ఓట్ల మెజారిటీతో గెలిచారు. రెండవ వార్డులో సమ్రిన్ 28 ఓట్లతో, 29వ వార్డు గాంధీనగర్ విద్యానగర్లో బోరగాల మొగిలి కేవలం 30 లతో గెలిచారు. అత్యల్ప ఓట్లతో గెలిచినవారు ఎక్కడ నిర్లక్ష్యం వహించిన ఫలితం తారుమారు అయ్యేది. అయితే 18వ వార్డులో ఒకే ఓటుతో తాను ఓటమి చెందానని పోస్టల్ బ్యాలెట్ లో ఒక ఓటు తక్కువగా లెక్కించారని కాంగ్రెస్ అభ్యర్థి జమాల్పూర్ రాణి అనిల్ ఆరోపించారు.

# హుజురాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్ రేసులో ఎవరో?

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్ ఎవరిని వరిస్తుందో అనే ఉత్కంఠ నెలకొంది.కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ లో మెజారిటీ స్థానాలు అంటే 30కి 16 స్థానాలు సాధించింది.బిఆర్ఎస్ మాత్రం 8 స్థానాలు మాత్రమే ప్రవేశం చేస్తుంది. బిజెపికి ఐదు స్థానాలు వచ్చాయి. ఒకటి ఇండిపెండెంట్ గెలిచారు.
ఇండిపెండెంట్ కూడా కాంగ్రెస్ రెబెల్ కావడంతో అతను కాంగ్రెస్ శిబిరంలోనే ఉంటాడనే ప్రచారం ఉంది. చైర్మన్ గెలుచుకునేందుకు సంపూర్ణమైన మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి ఉంది.



చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధిష్టానం ఆశీస్సులతోపాటు కౌన్సిలర్లకు సంబంధించి మేనేజ్ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు ఖర్చు చేసి గెలిచిన కౌన్సిలర్లను ఆశావహులు సంతృప్తి పరచాల్సి ఉంటుంది. ఇదంతా అనధికారికమే. అయితే హుజురాబాద్ చైర్మన్ ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో.. వైస్ చైర్మన్ ఎవరనే చర్చ జరుగుతోంది? వైస్ చైర్మన్ పదవికి రిజర్వేషన్ లేదు. ప్రస్తుతం ఎన్నికైన కౌన్సిలర్లలో.. వడ్లూరి శ్రీలేఖ, జన్నోజు భాస్కర్, గూడూరు అంజలి, పోటీపడే అవకాశం ఉంది. చైర్మన్ మహిళ కావడంతో వైస్ చైర్మన్ కూడా మహిళకే ఇస్తారా లేదా?అన్న చర్చ జరుగుతుంది. వడ్లూరి శ్రీలేఖ తండ్రి విజయకుమార్ గతంలో మున్సిపల్ చైర్మన్గా పనిచేశారు.చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించిన సుహాసిని కి గతంలో రాజకీయ అనుభవం లేదు. మునిసిపల్ నిర్వహణ విషయంలో శ్రీలేఖకు అన్ని రకాలుగా మద్దతు ఇవ్వడానికి గతంలో ఎంతో అనుభవం ఉన్న విజయ్ కుమార్ ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.ఇప్పటికే మార్కెట్ చైర్మన్ పదవిలో గూడూరు అంజలి మామ స్వామి రెడ్డి ఉన్నందున మరో పదవి కేటాయించకపోవచ్చు.జన్నోజు భాస్కర్ కు కూడా మునిసిపల్,రాజకీయ పరమైన అనుభవం తక్కువే. దీంతో శ్రీలేఖకే వైస్ చైర్మన్ అవకాశాలు మెండుగా ఉన్నట్టు తెలుస్తోంది.

# సజావుగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-రామగుండం, పెద్దపల్లి కౌంటింగ్ కేంద్రాలను కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 13 :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు కౌంటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల, రామగుండం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 3 మున్సిపాలిటీలు,



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. ప్రతి డివిజన్ సంబంధించి ఒక టేబుల్ కేటాయించి కౌంటింగ్ సజావుగా జరుగుతుందని అన్నారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నిబంధనలు ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నీ కొత్తముఖాలే..కొత్తొళ్లే గెలిచారు

**-పాత కౌన్సిలర్లు ఇద్దరే**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి గెలిచిన వారే ఎక్కువగా ఉన్నారు.ఇద్దరు తప్ప అందరూ మొదటి సారి గెలిచిన వారే ఉన్నారు.ఇందులో మేకల స్వరూప,సమ్రీన్ గఫర్,గందే శ్రీనివాస్,సొల్లు సునీత,బండ సింధుజ, బండ నరేష్,గూడూరు అంజలి, ఇల్లందుల సమ్మయ్య,కొలుగూరి సుమలత,జొన్నజు భాస్కర్, వర్ధినేని రవీందర్రావు,సందమల్ల పుణ్య, వజ్జే పల్లి వెంకటేశ్వర్లు,బానోతు వెంకటస్వామి, బండ వెన్నెల,మహమ్మద్ కాలిక్,దామెర అనూష,పంజాల మనోజ్,వడ్లూరి శ్రీలేఖ,కాళిదాసు లక్ష్మీ దుర్గ,నాంపల్లి శ్రీనివాస్,కొండ ప్రశాంతి, కోయల్ కార్ భారతి, తాళ్లపల్లి రమేష్, బోరగాల మొగిలి,రొంటాల సుభాషిని, ప్రతాపతార ఉన్నారు. కేవలం కేశిరెడ్డి లావణ్య



బండ సింధూజ వడ్లూరి శ్రీలేఖ పంజాల మనోజ్

ప్రతాప, మంజుల ఇద్దరు మాత్రమే పాత కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 35 ఏళ్లలోపు వారే అధికంగా ఉన్నారు. దామెర అనూష, బండ సింధుజ, బండ నరేష్, వడ్లూరి శ్రీలేఖ, పంజాల మనోజ్ కొండ ప్రశాంతి, తాళ్లపల్లి రమేష్, మహమ్మద్ కాలిక్, బండ వెన్నెల తదితరులు యువతరానికి ప్రాతినిధ్యం వహిస్తుండడం విశేషం.

**పోటీచేసి గెలిచిననేతల బంధుగణం**

తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక భర్త శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ కుమార్ కుమార్తె శ్రీలేఖ, బిజెపి నేత దామెర అనురాగ్ సతీమణి అనూష, కాంగ్రెస్ నేత సందమల్ల బాబు సతీమణి పుణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు స్వామి రెడ్డి కోడలు గూడూరి అంజలి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె సింధుజ, ప్రతాప తిరుమల్ రెడ్డి సతీమణి ప్రతాప తార, బిజెపి నేత కళాధర్ కుమారుడు పంజాల మనోజ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు సతీమణి లక్ష్మి దుర్గ ఈ ఎన్నికల్లో గెలుపొందారు.

# అంగన్వాడి టీచర్‌పై హక్కుల కమిషన్ విచారణ

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 13 : రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ( ఎస్ హెచ్ ఆర్ సి )కేసు విచారణను స్వీకరించింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో అంగన్వాడీ టీచర్ సలువాజీ రాణి అల్లరి చేశాడనే కారణంతో మూడున్నర ఏళ్ల బాలుడు విద్వాన్సును దారుణంగా కొట్టడంతో కుడికన్నుకు చేతులకు కాళ్లకు గాయాలయ్యాయి, ఆరోపణల పై బాలుడు ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ( ఎస్ హెచ్ ఆర్ సి ) కమిషన్ కేసును స్వయంగా స్వీకరించి




విచారణ ప్రారంభించింది టీచర్ కొట్టినట్లు రుజువైతే రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు విరుద్ధమని జువైనల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ చట్టం 2015 ఇతర బాలల రక్షణ చట్టాల ఉల్లంగనగా కమిషన్ పేర్కొంది బాధిత బాలుడి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి వైద్య నివేదిక ఆరోపణలు ఎదుర్కొంటున్న అంగన్వాడీ టీచర్ పై తీసుకున్న క్రిమినల్ శాఖ పరమైన చర్యలు పోలీస్ దర్యాప్తు ఎఫ్ఐఆర్‌స్థితి అన్నిఅంగన్వాడి కేంద్రాల్లో పిల్లల భద్రత కోసం తీసుకున్న చర్యలపై మార్చి 9లోపు పూర్తి నివేదిక సమర్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కమిషనర్ ఆదేశించింది, తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరి రక్షణ కమిషన్ మెంబర్ సరిత గోగుల ఇంస్టాగ్రామ్‌లో స్పందిస్తూ మూడున్నర సంవత్సరాల బాలుడు పై చితకబాదిన సంఘటనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ అంగన్వాడి టీచర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కేవైసీ ప్రతి పౌరునికి ఆర్థికంగా భద్రత చేకూర్చే హక్కు

**-లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్**

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 13 : కేవైసీ ప్రతి పౌరునికి ఆర్థికంగా బద్ధత చేకూర్చే ఒక హక్కు అని లీడ్ బ్యాంకుమేనేజర్ మల్లికార్జున్ అన్నారు,ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ మాట్లాడుతూ రిజర్వుడు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక అవగాహన వారవోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 9 నుండి 13 వరకు కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఓటిపి ఇతరులకు షేర్ చేయకూడదని తెలియని లింకుల మీద క్లిక్ చేయవద్దని అయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు మోసాల గురించి ఆయన వివరించారు బ్యాంకు ఖాతాల వివరాలను ఇతరులకు చెప్పకూడదని జాగ్రత్తలు పాటించాలని



ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని బ్యాంకు మేనేజర్లు దామోదర్ శ్రవణ్,బ్యాంకు సిబ్బంది ఏపీఎం సరస్వతి సిఎల్ సిఏలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధికి మంథని పట్టం

**-మంథని అడ్డా కాంగ్రెస్ గడ్డ**
**-మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా**
**-మంత్రి శ్రీధర్ బాబు వ్యూహానికి విపక్షాలు చిత్తు**
**-13 వార్డుల్లో 11 కైవసం**
**ఫలితాల వేళ 'హస్తం' ప్రభంజనం**

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 13 : మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర సృష్టించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసాధారణ నాయకత్వం, పక్కా వ్యూహంతో మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పట్టణ ఓటర్లు ఏకపక్షంగా హస్తం గుర్తుకు పట్టం కట్టడంతో,మొత్తం 13 వార్డులకు గాను ఏకంగా 11 స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ఆధిపత్యాన్ని చాటిచెప్పింది.

**వ్యూహకర్తగా శ్రీధర్ బాబు.. క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్**

అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయి ప్రచారం వరకు ప్రతి అడుగును మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పర్యవేక్షించడం ఈ విజయానికి వెన్నెముకగా నిలిచింది. మంథని పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దాలన్న ఆయన సంకల్పం, అభివృద్ధిపై ఆయనకున్న విజన్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ విజయం మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజల్లో ఉన్న ఆదరణకు, ఆయన రాజకీయ చాణక్యతకు నిలువెత్తు నిదర్శనం.



**దుద్దిళ్ల సోదరుల సమన్వయం - విజయానికి చిరునామా**

మంత్రి శ్రీధర్‌బాబు మార్గనిర్దేశనం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి, అభ్యర్థులను విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. "మంథని అభివృద్ధి - దుద్దిళ్ల సోదరుల నిబద్ధత" అనే నినాదంతో సాగిన ప్రచారం ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది.

**మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పేర్ల పేరు దాదాపు ఖరారు**

**పార్టీ వర్గాల సమాచారం ప్రకారం**

భారీ మెజార్టీ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికపై స్పష్టత వచ్చేసింది. మున్సిపల్ చైర్మన్‌గా 11వ వార్డు కౌన్సిలర్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా 5వ వార్డు విజేత ముసుకుల సహేందర్ రెడ్డి వీరి ఎంపిక దాదాపు ఖరారైందని చర్చ కొనసాగుతుంది. ఫిబ్రవరి 16న జరగబోయే ప్రత్యేక సమావేశంలో వీరు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం.

**విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థులు**

1 , కుర్ర లింగయ్య , (కాంగ్రెస్),2,నూకల కమల్ , (కాంగ్రెస్ ), 3, మాచిడి రాజు గౌడ్ , (బీఆర్ఎస్),4, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు , (కాంగ్రెస్),5, ముసుకుల సహేందర్ రెడ్డి, (కాంగ్రెస్), 6, పోతరవేణి శ్రీలత క్రాంతి కుమార్, (ఫార్వర్డ్ బ్లాక్), 7, జంబోజు శ్రీమతి సమ్మయ్య (కాంగ్రెస్),8, లైశెట్టి రజిత రాజు (కాంగ్రెస్), 9, మారుపాక నిహారిక నాగరాజు (కాంగ్రెస్), 10, పెంటరి రాజేందర్ (కాంగ్రెస్),11, వోడ్నాల శ్రీనివాస్ ,(కాంగ్రెస్), 12 ,వేముల లక్ష్మి సమ్మయ్య, (కాంగ్రెస్), 13 , ఎల్లంకి వంశీధర్ (కాంగ్రెస్)

**అభివృద్ధి బాటలో మంథని!**

మంత్రి శ్రీధర్ బాబు కి సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం, రాష్ట్ర కేబినెట్‌లో ఆయనకున్న ప్రాధాన్యత కారణంగా మంథని పట్టణానికి భారీగా నిధులు వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. మౌలిక వసతులు, పారదర్శక పాలన మరియు వేగవంతమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొత్త మున్సిపల్ బోర్డు అడుగులు వేయబోతోంది.

## 32వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 13 : సిరిసిల్ల మునిసిపాలిటీలోని 32వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్‌అభ్యర్థి కూరపాటి శ్రీశైలం గెలుపొందారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్‌లు అభ్యర్థి కూరపాటి శ్రీశైలం గెలుపు కొరకు అవార్డులో ఎన్నికల ప్రచార ఇన్చార్జిలుగా బాధ్యతలు నిర్వర్తించారు,వారితో పాటు హరిదాస్ నగర్ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి, రోడ్డ రామచంద్రం నాయకులు మద్దుల శ్రీపాల్ రెడ్డి సాదు సాయి రెడ్డి హరిదాస్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆయన గెలుపు కొరకు అ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు,రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లను వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌గా గెలుపొందిన కూరపాటి శ్రీశైలం మాట్లాడుతూ తనను గెలిపించిన వార్డు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ కు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 32 వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన సందర్భంగా శ్రీశైలంకు వారు స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు.గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా "సుహాసిని"

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**



హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 30 వ వార్డులో గెలుపొందిన రొంటాల సుహాసిని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పోలీసు శాఖలో డిసిపి హోదాలో ఉన్న ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్లా కరుణాకర్ సోదరి సుహాసిని అని తెలుస్తోంది. సుహాసిని ఎం ఫార్మసీ పూర్తి చేసారు. చైర్మన్ పదవిని దృష్టిలో పెట్టుకుని ఆమె కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్.. అలాగే కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పోటీ చేసినట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సి మహిళకు రిజర్వు అయినా విషయం తెలిసిందే. ఐతే 13 వ వార్డు ఇందిరానగర్ నుండి సందమల్ల బాబు సతీమణి పుణ్య కూడా ఎస్సి మహిళనే. ఆమెకూడా చైర్మన్ పీఠం కోసం అధిష్టానానికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే.. చైర్మన్ వ్యవహారం గెలిచినా కౌన్సిలర్లను మేనేజ్ చేసే శక్తి ఉన్నవారికే ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దీంతో దాదాపు సుహాసిని పేరే ఖరారుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## పెద్ద మోరి డ్రైనేజీ పూడిక తీయించిన సర్పంచ్ పాలకవర్గం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 13 : హరిదాస్‌నగర్ గ్రామంలో సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో గల పెద్ద మోరి డ్రైనేజీలో గల పూడికతీత పనులను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్ వార్డ్ నెంబర్లు బొల్లు రాజు ఉప్పుల ఎల్లారెడ్డి తెడ్డు అనిత మరియు మహేష్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత అభ్యర్థుల ఎంపికే గులాబీ గెలుపును దెబ్బతీసిందా?

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్లో బి ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉంది.అయినప్పటికీ హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. పార్టీ ప్రచారం బలంగా చేసినప్పటికీ, అధికార కాంగ్రెస్ పై ప్రజల్లో కొంత వ్యతిరేకత ఉన్నప్పటికీ అనుకున్న స్థానాలు సాధించలేకపోయింది. ఇందుకు కారణాలు పలువురు విశ్లేషిస్తున్నారు. గత ఇరవై, ముప్పై ఏళ్లుగా స్థానిక రాజకీయ వేదికపై ఉన్న నేతలే ప్రస్తుతం మళ్ళీ పోటీ చేయడం ప్రజల్లో వ్యతిరేకతకు కారణమైందనే వాదన వినిపిస్తోంది. గతంలో ఇక్కడ కౌన్సిలర్గా పనిచేసిన అభ్యర్థులు కొండా జీవిత నరేష్, బర్మావత్ యాదగిరి, మారేపల్లి సుశీల, ఇమ్రాన్, అపరాజ ముత్యం రాజు, మొలుగు సృజన వెన్నంపల్లి లావణ్య కిషన్, తాళ్లపల్లి



రజిత శ్రీనివాస్, ముక్క రమేష్ ఓటమి చెందారు. గత అభ్యర్థులు కేశిరెడ్డి లావణ్య, ప్రతాప తార తిరుమల్ రెడ్డి, గందె శ్రీనివాస్, ప్రతాప మంజుల, గెలుపొందారు. అలాగే కొత్త అభ్యర్థులు సమ్రీన్ గఫార్, బండ శ్రీనివాస్ కుమార్తె సింధూజ,బండ నరేష్,వర్ధినేని రవీందర్ రావు గెలుపొందారు. అయితే కొత్త అభ్యర్థులుగా పోటీ చేసిన మరికొంత మంది కూడా ఓటమి చెందారు. దీనికితోడు కౌశిక్ రెడ్డిని వీణవంకలో సమ్మక్క జాతర సందర్భంగా పోలీసులు అడ్డుకోవడం, అయన ప్రతిఘటించడం, ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఈ అంశం విషయంలో కౌశిక్ రెడ్డిపై విమర్శలు చేయడం కూడా పార్టీకి నష్టం చేసినట్లు తెలుస్తోంది. బి ఆర్ఎస్కు 16స్థానాలు రావాల్సి ఉండగా 8 స్థానాలకే పరిమితం కావడం గమనార్హం. నిజానికి రాష్ట్రంలో చాలా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ హవానే నడిచింది.అయినప్పటికీ హుజురాబాద్లో, జమ్మికుంటలో పూర్తిగా బి ఆర్ ఎస్ డీలా పడిపోలేదని ఫలితాలు సూచిస్తున్నాయి.

**కౌశిక్ స్ట్రాటజీ మార్చాల్సిందేనా?**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇక ముందు రాజకీయంగా బలపడాలంటే.. తన స్ట్రాటజీని మార్చాలని, ఆవేశంగా కాకుండా ప్రశాంతంగా పార్టీ శ్రేణులను ముందుకు నడిపితేనే ఫలితం ఉంటుందని పార్టీ వర్గాలు చెప్తున్నట్లు తెలుస్తోంది. అయన తరచుగా వివాదాలకు కేంద్ర బిందువుగా ఉండడంపై కూడా ప్రజల్లోకి రాంగ్ మెసేజ్ వెళ్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, అలాగే ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడంతో.. బీజేపీ, కాంగ్రెస్ లకు విమర్శలు చేసే అవకాశం లభించినట్లవుతోంది. అయన ఇకపై అయన గ్రామాల్లో పర్యటిస్తూ.. పార్టీకోసం పనిచేసే కొత్త క్యాడర్ ను ప్రోత్సహించాలని, పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలని, అలాగే న్యూట్రల్ వ్యక్తులుగా గ్రామాల్లో ఉన్న వారిని కలుస్తూ వారి మద్దతు సమీకరించాలని పలువురు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.

# చక్రం తిప్పారు.. సాధించారు..

**-స్థానిక బలం పెంచుకుంటున్న ప్రణవ్**

**-కాంగ్రెస్ గెలుపు సూత్రం ఇదేనా?**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చక్రం తిప్పింది.. అనుకున్న ఫలితాన్ని సొంతం చేసుకుంది. హుజురాబాద్ మునిసిపాలిటీలో 30 వార్డులకు 16 వార్డులు సాధించి తన స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అలాగే జమ్మికుంట మునిసిపాలిటీలో 30 కి గాను 10 స్థానాలు సాధించి తాము ఏమీ తక్కువ కాదు అన్నట్టుగా నిరూపించింది. నిజానికి ఈ రెండు మునిసిపాలిటీలలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి ఉండేది కాదు. ప్రస్తుతం అధికారంలో ఉండడం, అభ్యర్థులను వ్యూహాత్మకంగా ఎంపిక చేయడం, ప్రచార బాధ్యతలు నిర్వహించడం, ఆర్థికంగా అభ్యర్థులకు సహకరించడం వల్ల ఈ ఫలితాలు సాధించినట్లు తెలుస్తోంది. హుజురాబాద్ లో బలమైన అభ్యర్థులను కాంగ్రెస్ నిలిపింది. గతంలో బి ఆర్ ఎస్ లో ఉన్న వ్యాపారవేత్త జన్నోజు భాస్కర్ ను పార్టీలోకి తీసుకొని 11 వ వార్డులో బరిలో నిలిపారు. సీనియర్ యువ నాయకుడు సందమల్ల బాబు సతీమణి పుణ్యకు 13వ వార్డులో టికెట్ ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ కుమార్ కుమార్ కుమార్ శ్రీలేఖను 22వ వార్డులో బరిలో నిలిపారు. బిజెపిలో ఉన్న కోయల్ కార్ బాలాజీ సతీమణి భారతి ని కాంగ్రెస్లో చేర్చుకొని 27వ వార్డులో టికెట్ ఇచ్చారు. తటస్తురాలిగా విద్యావంతురాలిగా ఉన్న సుహాసినిని 30 వార్డులో పోటీకి నిలిపారు. వీరంతా విజయం సాధించడం గమనార్హం. కాంగ్రెస్ విజయానికి.. సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి, దేవి సిల్క్స్ అధినేత విజయ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, తోట రాజేంద్రప్రసాద్, తొగరు సదానందం తదితరులు తెర ముందు వెనుక పకడ్బందీ వ్యూహంతో పనిచేసినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ నేత ప్రణవ్ కు సూచనలు ఇస్తూ.. అన్ని వార్డుల్లోనూ ఒక వ్యూహం ప్రకారం అభ్యర్థులను నిలిపి వారి విజయానికి పనిచేసినట్టు తెలుస్తోంది.

**ఒకే ఒక్క ఓటుతో ఓటమి**

18వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జమాల్పూర్ రాణి అనిల్ ఒకే ఒక ఓటుతో ఓటమి చెందారు. ఇక్కడ బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రతాప మంజుల విజయం సాధించారు. ఇది కూడా కాంగ్రెస్ ఖాతాలో జమై ఉంటే మరో



సీటు పెరిగి కాంగ్రెస్ స్థానాల సంఖ్య 17 కు చేరుకునేది. ప్రస్తుతం కాంగ్రెస్కు 16 సీట్లు రాగా ఇందులో సగం అంటే ఎనిమిది సీట్లు బిఆర్ఎస్ సాధించింది. ఇక్కడ కాంగ్రెస్ విజయంతో ప్రణవ్ బలం పెరిగింది అని చెప్పక తప్పదు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో చెప్పుకోదగ్గ సీటు సాధించిన కాంగ్రెస్.. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లోను తన బలం పెంచుకోవడం, నిరూపించుకోవడం ద్వారా.. హుజురాబాద్ పాత కమలాపూర్ నియోజకవర్గాల 50 ఏళ్ల చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ తొలిసారి స్థానికంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసినట్టు అవుతోంది.

# హుజురాబాద్ బిజెపిలో ఏం జరిగింది?

**-ఈటల వస్తే సీట్ల సంఖ్య పెరిగేదా?**

**-ఈటెల లేని లోటు కనిపించిందా?**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

మునిసిపల్ ఎన్నికల్లో గతంలో ఆరు కౌన్సిలర్ సీట్లను సాధించిన బిజెపి మొన్నటి ఎన్నికల్లో ఐదు సీట్లు సాధించింది. బిజెపి అభ్యర్థులు కొలుగూరి సుమలత, దామెర అనూష అనురాగ్, పంజాల మనోజ్ గౌడ్, తూర్పాటి లక్ష్మీ దుర్గరాజు, కొండ



(మంచికట్ల) ప్రశాంతి మురళి గెలుపొందారు. అన్ని వార్డుల్లోను బిజెపి అభ్యర్థులు గట్టి పోటీనే ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవడం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. సర్పంచ్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్థానికంగా ప్రచారం నిర్వహించారు. తన మద్దతుదారులను గెలిపించుకున్నారు. కానీ హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో ఆయన ప్రచారం చేయలేదు. కేవలం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇక్కడ నామమాత్రంగా ప్రచారం చేశారు. కానీ ఈటెల ప్రచారం చేసి ఉంటే మరిన్ని సీట్లు వచ్చి పోటీ రసవత్తరంగా మారి ఉండేదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బండి సంజయ్, ఈటెల వర్గాల మధ్య మంచి వాతావరణం లేనట్టుగా ప్రచారం ఉంది. ఈటెల ఇక్కడ గతంలో మంత్రిగా శాసనసభ్యుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయనకు సంబంధించి నాయకులు కార్యకర్తలు బలంగా ఉన్నారు. ఈటల మున్సిపల్ ఎన్నికలకు రాకపోవడం, హుజురాబాద్ జమ్మికుంటలలో మూడో స్థానానికే పరిమితం కావడం, గతంలో కంటే ఎక్కువ ఓట్లనే సాధించడం చూస్తే ఆ పార్టీకి మిశ్రమ ఫలితమే లభించిందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇదే సమయంలో బలమైన పార్టీలుగా స్థానిక నియోజకవర్గంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ ఉన్నట్టు అటు గ్రామపంచాయతీ ఇటు మునిసిపాలిటీ ఎన్నికలతో స్పష్టమైనట్టు పలువురు చెప్తున్నారు.

## అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్, ఫిబ్రవరి 13 :** కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కమాన్పూర్ కేడీసీసీ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఈ కేవైసీ,సైబర్ నేరాలు,ఇన్సూరెన్స్ సౌకర్యం, భద్రతా వంటి అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్,కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సరోజిని,ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్,పిఎసిఎస్ సెక్రటరీ సంతోష్ కుమార్,వార్డు సభ్యులు సోప్పరి సంతోష్,ఇరుగురాల రాజు,వేముల సత్యనారాయణ బ్యాంకు సిబ్బంది,ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ములుగు మున్సిపాలిటీ చైర్మన్గా యాదవులకు అవకాశమివ్వండి

**మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన**

**తెలంగాణ యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు**



**చురకలు ప్రతినిధి,ములుగు, ఫిబ్రవరి 13 :** ములుగు జిల్లాకేంద్రంలో యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు నర్రవుల వెంకటేశ్వర్లు యాదవ్.ఆధ్వర్యంలో లో జరిగిన సమావేశంలో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన గొల్ల కురుమలకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ప్రాధాన్య పోస్టులు ఇవ్వలేదు ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పోస్టులు గాని పార్టీ పదవులు ఇప్పటివరకు కల్పించ లేదు ఇప్పుడు జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికలలో నలుగురు యాదవులు గెలిచి తమ సత్తా చాటిన విషయం తెలిసిందే ములుగులో కులాల సామాజిక న్యాయం ప్రకారం యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రవియాదవ్ జిల్లా అధ్యక్షులు సాగర్ యాదవ్ జిల్ల ప్రధాన కార్యదర్శి ప్రసాద్యాదవ్ సంపత్ కుమార్ యాదవ్ సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ అమరేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్ర వారం ప్రత్యేక పూజల అనంతరం శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు.ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో ఉత్సవ మూర్తులను ఆశీనులనుచేసి వేద మంత్రోశ్చరణలు,మంగళవాయిద్యాలమధ్య ఘనంగా కళ్యాణ వేడుక నిర్వహించారు.గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపట్టారు.సాయంత్రం ఉత్సవ మూర్తులతో గ్రామంలో శోభయాత్ర ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు,యువత,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్‌లో కాంగ్రెస్ జే కేతనం

**-15 వార్డులలో 12 కాంగ్రెస్ 1 బిజెపి 1 ఏఐఎఫ్ బి1**



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్ ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. సుల్తానాబాద్ మున్సిపల్ లోని 15 వార్డులలో 12 కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేగా 1 బిజెపి కైవసం చేసుకుంది, మరొకటి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఖాతాలోకి వెళ్లిపోయింది. మరో వార్డు బి.ఆర్.ఎస్ ఖాతాలో జమైంది.(1 వ వార్డు) . అభ్యర్థి ఈర్ల స్వరూప కాంగ్రెస్ కు 620 ఓట్లు పోలు కాగా 277 ఓట్ల తేడాతో విజయం సాధించింది సమీప అభ్యర్థి పసెడ్ల మమత కు 223 ఓట్లు పోలయ్యాయి, మండల రజిత బిజెపి (134),చిట్టవేణి రవలి (3). (2వ వార్డు). గాజుల రాజమల్లయ్య కాంగ్రెస్ 394 కోట్లు పోలుకాగా 12 తేడాతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి కూకట్ల నాగరాజు బిజెపి 382 ఓట్లు, గాజుల అరుణ్ కుమార్ బి ఆర్ ఎస్ 49 ఓట్లు, తోట వెంకటేష్ (10),కామ సంజీవ్ (114).( 3 వ వార్డు). కందునూరి సమత బిజెపి 389 పోలు కాగా11 తేడాతో విజయం సాధించారు. సమీప అభ్యర్థి మమ్మద్ నిషాద్ కాంగ్రెస్ 378 . పోసాని తిరుమల బి ఆర్ ఎస్ 69, సిర్ర స్వప్న 6. (4 వ వార్డు). బిరుదు రాధాకృష్ణ కాంగ్రెస్ 506, ఓట్లు రాగా 157 ఓట్లతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ బిజెపి 349, గందె మల్లికార్జున్ బి ఆర్ ఎస్ 10 ఓట్లు. (5 వ వార్డు) గరిగే శోభారాణి కాంగ్రెస్ 581 ఓట్లు రాగా ,380 ఓట్లతో విజయం సాధించారు, పారుపల్లి జ్ఞానేశ్వరి బి ఆర్ ఎస్ 201, గజభింకార్ స్వాతి బిజేపీ 32. (6 వ వార్డు). బాకం సాయికిరణ్ యాదవ్ కాంగ్రెస్ 688, ఓట్లు రాగా 573 ఓట్లతో విజయం సాధించారు. .సమీప అభ్యర్థి ఆరెపల్లి ఈలయ్య బి ఆర్ ఎస్ 115 , ఎలవేణి తిరుపతి బిజెపి 26 (7 వ వార్డు). ఊట్ల వర ప్రదీప్ కాంగ్రెస్ 492, ఓట్లు రాగా 99 ఓట్లతో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి కచ్చు ప్రసన్న బి ఆర్ ఎస్ 393, ఇనుగాల శ్రీనివాస్ బిజెపి 25 ఓట్లు.(8 వ వార్డు) చింతల రాజు కాంగ్రెస్ 623, ఓట్లు రాగా 520. ఓట్లతో విజయం సాధించారు. రేవెల్లి తిరుపతి బి ఆర్ ఎస్ 103, మానుపాటి ఈదయ్య బీజేపీ 63,తురాయి రూప 50, రేవెల్లి ఎల్లయ్య 1. (9 వ వార్డు) తొర్రికొండ ప్రభాకర్ కాంగ్రెస్ 353 ఓట్లు రాగా ,4 ఓట్లతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి సూర శ్యామ్ బి ఆర్ ఎస్ 349,గొట్టం మహేష్ 234,బత్తుల చంద్రశేఖర్ బిజెపి 5. (10వ వార్డు) అంతటి పుష్పలత కాంగ్రెస్ 579, ఓట్లు రాగా 311ఓట్ల తేడాతో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి అనుమాల బాపు రావు బి ఆర్ ఎస్ (268) , తుమ్మ రాజ్ కుమార్ బీజేపీ 44. (11 వ వార్డు) కల్వల శంకరమ్మ బి ఆర్ ఎస్ 325, ఓట్లు రాగా 44 ఓట్ల తో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి కల్వలా అంజలి కాంగ్రెస్ 281, కల్వలా శోభ బి ఎస్ పీ 11, నిట్టూరి కవిత ఏ ఐ ఎఫ్ బి 188, లంక సుమంగళ బీజేపీ 148.(12 వార్డు) అమిరిశెట్టి శ్రావణి ఏ ఐ ఎఫ్ బి 612, ఓట్లు రాగా 336 ఓట్లతో విజయం సాధించారు, సమీప అభ్యర్థి దున్నపోతుల లలిత కాంగ్రెస్ 276, ఎల్లంకి వరలక్ష్మి బీజేపీ 21, తాత మానస బి ఆర్ ఎస్ 5,బండారి లత 4.(13 వ వార్డు) సిద్ధ తిరుపతి కాంగ్రెస్ 696, ఓట్లు రాగా 511 ఓట్లతో విజయం సాధించారు.ఆగండ్ల గట్టయ్య బీజేపీ 137,ఉస్తేం రవి బి ఆర్ ఎస్ 185, మేకల కనుకయ్య బి ఎస్ పీ 5.(14 వ వార్డు) వేగోలం పద్మ కాంగ్రెస్ 392, ఓట్లు రాగా 176 ఓట్లతో విజయం, గుర్రాల స్వప్న బి ఆర్ ఎస్ 183,మేకల రాణి బీజేపీ 91, వల్సా స్వరూప ఏ ఐ ఎఫ్ బి 216.(15 వ వార్డు). గాదాసు మంజుల కాంగ్రెస్ 510, ఓట్లు రాగా 164 ఓట్లతో విజయం, చొప్పరి అంజలీ బి ఆర్ ఎస్ 346,గుడ్ల బిందు బీజేపీ 60. పోలయ్యాయి అనంతరం ఎన్నికల అధికారులు గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, రిటర్నింగ్ అధికారులు ఆరెపల్లి రాజయ్య, కే లింగయ్య,డి శ్రీనివాస్, దివాకర్,ఎస్ రత్నాకర్ రెడ్డి,బి అన్నపూర్ణ లతోపాటు ఎన్నికల సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లెక్కింపును పరిశీలించిన డీసీపీ రామ్ రెడ్డి**

మున్సిపల్ ఎన్నికల లెక్కింపు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహిస్తుండటంతో పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రశాంతంగా శాంతియుత వాతావరణం లో లెక్కింపు జరుగుతుందని అభ్యర్థులతో పాటు అధికారులు అందరూ సహకరించడం తో ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ తో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేశిరెడ్డి లావణ్య గెలుపు సంచలనమే

**-వరుసగా నాలుగోసారి గెలిచిన కేశిరెడ్డి లావణ్య**
**-ఒకే అభ్యర్థి వరుసగా నాలుగు సార్లు విజయం**
**-హుజరాబాద్ చరిత్రలో ఇదే ప్రథమం**
**-ఒకే పార్టీ, ఒకే వార్డు, ఒకే అభ్యర్థి**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

మునిసిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ 26వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి వరుసగా నాలుగో సారి గెలుపొందారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 100 ఓట్ల పైచిలుక మెజారిటీతో ఆమె గెలిచారు. ఆమె గతంలో మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్గా, నగర పంచాయతీ కౌన్సిలర్ గారు, మునిసిపాలిటీ కౌన్సిలర్ గా మూడుసార్లు గెలుపొందారు. గతంలో 2006, 2014, 2020 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. తాజాగా మరోసారి కూడా గెలవడంతో ఆమె నాలుగోసారి గెలిచినట్లయింది. నాలుగు సార్లు కూడా ఒకే పార్టీ, ఒకే వార్డు నుండి ఆమె పోటీ చేశారు. నిజానికి కౌన్సిలర్ గా ఒకసారి గెలవడమే కష్టం. అలాంటిది నాలుగో సారి కూడా ఆమె గెలుపొందడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఒకసారి కౌన్సిలర్ గా పని చేస్తేనే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యతిరేకత ఉంటాయి. కానీ లావణ్య వాటిని అధిగమించింది. లావణ్య విజయం వెనుక ఆమె కృషితో పాటు ఆమె భర్త ప్రముఖ పాత్రికేయుడు కేశిరెడ్డి నరసింహారెడ్డి కృషి ఉంది. లావణ్య దంపతులు ప్రతినిత్యం ప్రజల్లో ఉండడం, నిరుపేదలకు చేదోడు వాదోడుగా ఉండడం, వార్డులో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, హరితహారం తదితర కార్యక్రమాలను నిర్వహించడం చేస్తుంటారు. ఎలాంటి గర్వం అహంకారం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారనే పేరు ఉంది. ప్రతినిత్యం పారిశుద్ధ్యం పర్యవేక్షిస్తారు. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులు చేశారు. వ్యాపార కేంద్రంగా ఉన్న 26 వార్డులో ప్రతినిత్యం కనిపిస్తారు. అందరినీ పలకరించడంతోపాటు ప్రతి ఒక్కరికి వారి కుటుంబంలో సభ్యులుగా మెదులుతారు. అలాగే తహసిల్దార్, మునిసిపల్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో వార్డులో ప్రజలకు ఏ పని ఉన్న చేసి పెట్టే ప్రయత్నం చేస్తారు. అందువల్లనే వారు ప్రజల్లో పెద్దగా వ్యతిరేకతను ఎదుర్కోలేదు. లావణ్య నరసింహారెడ్డి దంపతులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. గతంలో ఈటెల రాజేందర్, ఇనుగాల పెద్దిరెడ్డి తదితర నేతలతో కూడా కలిసి పనిచేశారు. నాలుగో సారి గెలుపొందిన లావణ్య నరసింహారెడ్డిని పార్టీలకు అతీతంగా అందరూ అభినందిస్తున్నారు. నాలుగోసారి వరుసగా లావణ్య విజయం సంచలనం సృష్టించడమే కాకుండా స్థానిక రాజకీయ వర్గాల్లో పట్టణ ప్రజల్లో చర్చనీయాంశం అయింది.

## నేడు విద్యుత్కు అంతరాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 13 :** కమాన్ పూర్ మండల పరిధిలో శనివారం విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని ఎన్‌పిడిసిఎల్ ఏ ఈ అశోక్ కుమార్ తెలిపారు.శనివారం నెలవారి మరమ్మత్తుల కారణంగా కమాన్ పూర్ మండలంలోని కమాన్‌పూర్ మరియు రొంపి కుంట సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడును. దీంతో గుండారం జూలపల్లి పేరా పల్లి నాగారం రొంపి కుంట, పెంచికలపేట గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రజా పాలనకే ప్రజలు పట్టం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 13 :** పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం నేపథ్యంలో మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారి పై కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలనకే ప్రజలు పట్టం కట్టారని ఇందులో రామగుండం మంథని పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో స్పష్టమైన మెజార్టీతో పీఠం దక్కించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండారం ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిడుగు శంకర్,మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు,అడువ్వాల చంద్రయ్య, వార్డు సభ్యులు పిడుగు సదయ్య,నాయకులు అర్సె ఎల్లయ్య, ముదాం కొమురయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మామిడాల మహేష్ గెలుపు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 13 :** సిరిసిల్ల మున్సిపాలిటీలో 11వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మామిడాల మహేష్ గెలుపొందారు, మామిడాల మహేష్ గెలుపు కోసం బిజెపి అధిష్టాన వర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ వార్డుకు పదిర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బుగ్గారెడ్డి,బోనాల సాయిలను ఇన్చార్జిలుగా నియమించగా ఆయన గెలుపు కోసం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో వ్యూహాత్మకంగా సమావేశాలు నిర్వహించి ఓటులను ఇంటింటికీ కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.మామిడాల మహేష్ విజయం సాదించడంతో బిజెపిపార్టీ నాయకులు అబినందనలు తెలిపారు.విజయోత్సవాలు జరుపుకొని స్వీట్స్ పంచుకున్నారు.

## ప్రపంచ రేడియో దినోత్సవం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 13 :** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న ప్రపంచ రేడియో దినోత్సవం నిర్వహించబడుతుందని రేడియో మాధ్యమ ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారని రేడియో రమేష్ అంటున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దుంపెన రమేష్ బ్రతుకుదెరువు కోసం రేడియో మెకానిక్‌గా పని చేశారు దీంతో ఆయన ఇంటి పేరు రేడియో రమేష్ గా మారింది.రమేష్ కాలానుగునంగా వచ్చిన రేడియోలను సేకరించారు 116 రకాల రేడియోలను టేపు రికార్డులను ఆయన భద్రపరిచారు.

# హుజురాబాద్లో.. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్

**-జమ్మికుంటలో హంగ్ ?**
**-హుజురాబాద్లో మొదటిసారి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా**
**-సత్తా చాటిన కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో హస్తం సత్తా చాటింది. కారు స్పీడ్ తగ్గి డీలా పడింది. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది. మున్సిపాలిటీలో మొత్తం 30 కౌన్సిలర్ వార్డులకు గానూ..16 స్థానాల్లో విజయదుందుభి మోగించింది.బిఆర్ ఎస్ 8స్థానాలకే పరిమితమైంది.బీజేపీ ఐదు స్థానాలు కాంగ్రెస్ రెబెల్ ఒక స్థానంలో విజయం సాధించారు. మొదటిసారి హుజురాబాద్ మున్సి పాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్నందున గెలిచిన అభ్యర్థులను క్యాంపుకు తరలించినట్లు సమాచారం.

**కాంగ్రెస్లో విజయోత్సాహం - బి ఆర్ ఎస్ డీలా !!**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. కాంగ్రెస్ నేత ప్రణవ్ పార్టీ శ్రేణులను ముందుండి నడిపించి అభ్యర్థుల విజయానికి కృషి చేసారు.వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసారు.కాంగ్రెస్ అధికారంలో ఉండడం కలిసొచ్చింది.బిఆర్ఎస్కు దూకుడు కలిగిన నేత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటిక ీ..కాంగ్రెస్ను నిలువరించలేకపోయారు. ఇక్కడ మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ తరపున కౌశిక్ రెడ్డి ప్రచారం,పెద్ద ఎత్తున రోడ్ షోలను నిర్వహించారు. అనుకున్న ఫలితాలు రాకపోవడం గులాబీ పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేసింది. పలువురు ప్రణవ్ కు ఫోన్ చేసి మున్సిపోల్స్ లో మంచి ఫలితాలు సాధించినందుకు గాను శుభాకాంక్షలు తెలిపారు.

**జమ్మికుంటలో హంగ్ - బి ఆర్ ఎస్ - బి జె పి కలుస్తాయా?**

హుజురాబాద్, జమ్మికుంట రెండు మున్సిపాలిటీలు స్థానిక నియోజకవర్గంలో ఉండగా జమ్మికుంట లో మాత్రం హంగ్ వచ్చే అవకాశం ఉంది అక్కడ బిఆర్ఎస్ 11,కాంగ్రెస్ 10,బీజేపీ 5,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ 1, స్వతంత్రులు మూడు స్థానాల్లో గెలుపొందారు. అయితే బి ఆర్ ఎస్ - బీజేపీ ఇక్కడ కలుస్తాయా? మున్సిపల్ పీఠం, వైస్ పీఠం దాక్కుంటాయా? లేదా? అన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది.

**హుజురాబాద్ విజేతలు వీరే..**

1 వ వార్డు కొత్తపల్లి - మ్యాకల స్వరూప (కాంగ్రెస్), 2 వ వార్డు గణేష్ నగర్ మామిండ్లవాడలో సమ్రీన్ గఫార్ (బి ఆర్ ఎస్), 3 వ వార్డు మధుటాకీస్ ఏరియా కుమ్మరివాడలో గందె శ్రీనివాస్ (బి ఆర్ ఎస్), నాలుగోవార్డు ప్రతాపవాడలో ప్రతాప తార తిరుమల్ రెడ్డి (బి ఆర్ ఎస్), ఐదోవార్డు వడ్డెర కాలనీ అపరాజ వాడలో సొల్లు సునీతా (కాంగ్రెస్),ఆరోవార్డు రాజకవీధిలో బండ సింధూజ (బిఆర్ఎస్), ఏడోవార్డు బండ అంకూస్ వీధిలో బండ నరేష్ (బిఆర్ఎస్), ఎనిమిదోవార్డు ఇప్పల నర్సింగాపూర్ లో గూడూరి అంజలి, తొమ్మిదోవార్డు దమ్మక్కపేటలో ఇల్లందుల సమ్మయ్య (కాంగ్రెస్), పదోవార్డు ఇప్పల నర్సింగాపూర్ లో కొలుగూరి సుమలత (బిజెపి), పదకొండో వార్డులో డిపో క్రాస్ రోడ్డు, ఇప్పల నర్సింగాపూర్ లో జన్నోజు భాస్కర్ (కాంగ్రెస్), పన్నెండోవార్డు ముక్కపల్లి బిసి కాలనీ లో వర్ధినేని రవీందర్ రావు (బి ఆర్ ఎస్), 13 వ వార్డు ఇందిరానగర్ లో సందమల్ల పుణ్య (కాంగ్రెస్), 14 వ వార్డులో సిద్దార్థ నగర్, అహల్య నగర్ లో వజ్జేపల్లి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), 15 వ వార్డు ఎస్సి కాలనీ, గ్యాస్ గోదాం ఏరియాలో లో బానోతు వెంకటస్వామి (కాంగ్రెస్), 16 వ వార్డు ఎస్ డబ్ల్యూ కాలనీ, గ్యాస్ గోదాం ఏరియాలో బండ వెన్నెల (కాంగ్రెస్),17వ వార్డు మామిండ్లవాడ, ముస్లిమ్ వీధిలో మహమ్మద్ కాలిక్ (కాంగ్రెస్), 18 వ వార్డు భూసారపు వీధిలో ప్రతాప మంజుల (బి ఆర్ ఎస్), 19 వ వార్డు తెనుగువాడ పోచమ్మవాడలో గోస్కుల రాజ్ కుమార్ (ఇండిపెండెంట్), 20 వ వార్డు సాంబశివ టాకీస్, సాయిబాబా టెంపుల్ ఏరియాలో దామెర అనూష అనురాగ్ (బిజెపి), 21 వ వార్డు పాట టెలిఫోన్ ఎక్స్చేంజి ఏరియాలో పంజాల మనోజ్ (బిజెపి), 22 వ వార్డు కాకతీయ కాలనీలో వడ్లూరి శ్రీలేఖ (కాంగ్రెస్), 23 వ వార్డు బుడిగె జంగాల కాలనీలో కాళిదాసు లక్ష్మీదుర్గ (బిజెపి), 24 వ వార్డు బోర్నపల్లిలో నాంపెల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్), 25 వ వార్డు విద్యానగర్లో కొండా ప్రశాంతి (బిజెపి), 26 వ వార్డు ఇందిరమార్గం లో కేశిరెడ్డి లావణ్య (బి ఆర్ ఎస్), 27 వ వార్డు ఇందిరమార్గం, మార్కెట్ ఏరియాలో కోయల్కర్ భారతి బాలాజీ (బీజేపీ), 28 వ వార్డు వివేకానంద నగర్, విశ్వప్రగతి విద్యాలయం ఏరియా లో తాళ్లపల్లి రమేష్ (కాంగ్రెస్), 29 వ వార్డు గాంధీనగర్, విద్యానగర్ లో బోరాగాల మొగిలి (కాంగ్రెస్), 30 వ వార్డు విద్యానగర్ లో రొంటాల సుహాసిని (కాంగ్రెస్) గెలుపొందారు.

# రామగుండంలో హస్తం హవా

**38 డివిజన్లో కాంగ్రెస్ విజయకేతనం**
**13 డివిజన్లు దక్కించుకున్న బిఆర్ఎస్**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (రామగుండం) పెద్దపల్లి ఫిబ్రవరి 13 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుకున్న మేరకే కాంగ్రెస్ పార్టీ తన సత్తాను చాటుకుంది. 60 డివిజన్లో మెజారిటీ అంకెను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. 40 డివిజన్లకు పైగా హస్తం పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని అందరూ ఊహించిన మేరకు కాస్తంత తగ్గిన.... 60 డివిజన్లకు గాను 38 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సొంతం చేసుకొని రామగుండం కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండాను ఎగరవేసింది. శుక్రవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ వ్యవహారం ఆధ్యాంతం ఒక ఉత్కంఠాన్ని రేపింది. కౌంటింగ్ మొదలైనప్పటి నుండి అభ్యర్థులలో టెన్షన్ వాతావరణం కనిపించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత నుండి పోలింగ్ లెక్కింపుల విజయాలకు సంబంధించి డివిజన్లను ప్రకటించిన నేపథ్యం ఆ పరిసర ప్రాంతం అంతా కూడా అనుచరుల హంగామా విపరీతంగా కనిపించింది. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుస్తామని పెట్టుకున్న అంచనాలు ఒక్కసారిగా తలకిందులు అయిపోయాయి. 13 డివిజన్లో మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే.... రామగుండంలో సింహం గుర్తుకు క్రేజీ ఉన్నప్పటికీ.... గతంలో కంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తక్కువ స్థానాలకే పరిమితం అయిపోయింది. ఆరు డివిజన్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (సింహం గుర్తు) అభ్యర్థులు విజయం సాధించగలిగారు. సిపిఐ పార్టీకి చెందిన అభ్యర్థి ఒకరు... స్వతంత్ర అభ్యర్థి ఒకరు విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా కేంద్రంలో ప్రభుత్వాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ స్థానికంగా తన ఉనికిని కోల్పోయిందని చెప్పక తప్పడం లేదు. 50 డివిజన్లకు పైగా బరిలో నిలిస్తే బిజెపి కేవలం ఒక్క డివిజన్లో మాత్రమే గెలవడం అనేక అనుమానాలకు... ఆశ్చర్యాలకు గురిచేస్తుంది. బిజెపి పార్టీకి సంబంధించిన అభ్యర్థుల బాధ్యత రాహిత్యం... ఓటమికి కారణంగా కనిపిస్తోంది. గతంలో రామగుండం కార్పొరేషన్ కు మేయర్ గా పనిచేసిన బంగి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓటమిని చవి చూశారు. అలాగే భారత రాష్ట్ర సమితి అత్యధిక సీట్లు గెలుస్తాయని ఆశించి మేయర్ అభ్యర్థిగా రామగుండం కార్పొరేషన్ ఏరియాలో కార్పొరేటర్ గా బరిలోకి దిగిన రామగుండం ఏరియా సింగరేణి మాజీ జీఎం కల్వల నారాయణ సైతం ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగిన అభ్యర్థులు ఆ పార్టీ చేపట్టిన సర్వేల ప్రకారంగా కొందరు ఓటమిని చూడగా... ఊహించిన మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు విజయాన్ని దక్కించుకొని ఏ పార్టీ మద్దతు లేకుండానే మేయర్ పీఠాన్ని సొంతం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ రామగుండంలో ముందు వరుసలో నిలిచింది. గెలుపొందిన అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుండి బయటికి రాగానే ఆయా డివిజన్లకు చెందిన గెలుపొందిన అభ్యర్థుల అనుచరులు పెద్ద మొత్తంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. రాజీవ్ రహదారి ప్రాంతంలో అభ్యర్థుల విజయాన్ని నినాదిస్తూ అనుచరులు భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి ఆవంచనీయ ఘటన జరగకుండా పెద్ద మొత్తంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ బృందాలు గస్తీ తిరిగాయి. కౌంటింగ్ కొనసాగుతున్నంతసేపు అభ్యర్థుల కంటే ఆయా డివిజన్లోని అభ్యర్థుల అనుచరుల టెన్షనే ఎక్కువగా కనిపించింది.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు




**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలుల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## రెండేళ్ల ప్రజా పాలనకు

# ప్రజల ఆమోద ముద్ర



**-ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం**
**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ హైదరాబాద్ ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అని వాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశు ద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు.... ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశనంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.